AP 4PG 21 02 2025 FRIDAYqxp_Layout 1 21-02-2025 10:23 AM Page 2



## జ్ఞాన జ్యోతి కార్యక్రమం పై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం



యాడికి, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని అంగన్వాడి సిబ్బందికి యాడికి మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి తదితరులు మూడవరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రీ ప్రైమరీ స్కూల్లో బోధించడానికి జ్ఞాన జ్యోతి 120 రోజుల కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కార్యకర్తలకు చిన్నారుల యొక్క శారీరక అభివృద్ధి భాషాభివృద్ధి గురించి వివరించారు, శారీరక అభివృద్ధిలో స్థూల కండరాల అభివృద్ధి సూక్ష్మ కండరాల అభివృద్ధి ఏఏ కృత్యాల ద్వారా జరుగుతాయో వాటిపైన రోల్ ప్లే ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిఆర్పి మురళి, రాజేష్, బాల వెంకటేష్, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు

## గ్రంధాలయం వార్షిక తనిఖీ



యాడికి, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి రమ వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె గ్రంథాలయమునకు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు, గ్రంథాలయాన్ని పరిశుభ్రముగా మరియు పుస్తకములు క్రమపద్ధతిలో ఏర్పాటు చేసి, పాఠకులకు అన్ని విధాలా సహకరిస్తూ, గ్రంథాలయాన్ని మంచి అభివృద్ధిలోకి తీసుకు వెళుతున్న గ్రంథాలయ అధికారి మధుసూదన్ ను కొనియాడారు

## బాలా చైతన్య నూతన గృహప్రవేశానికి హాజరైన పలువురు ప్రముఖులు



యాడికి, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రానికి చెందిన బాలా చైతన్య గుంతకల్లులో నూతనంగా నిర్మించిన గృహప్రవేశానికి పలువురు ప్రముఖులు హాజరైనారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, కుంటుమల్ల కార్తీక్ తదితర ప్రముఖులు నూతన గృహప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొని బాలా చైతన్యకు శుభాకాంక్షలు తెలియజేశారు

## అనంత విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలి -ఐక్య విద్యార్థి సంఘాలు...




ఉరవకొండ, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాలో గత మూడు నెలల నుంచి 5 మంది విద్యార్థులు కళాశాలలో ఫీజులు వేధింపులకు, ఒత్తిడికి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకునెలా ప్రేరేపించిన కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఉరవకొండ పట్టణంలో ఐక్య విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం కన్వీనర్ భీమేష్, సభ్యుడు హరుణ్ రషీద్,పీ యస్ యు జిల్లా జిల్లా కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ. అనంతపురం జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ కళాశాలలో మూడు నెలల వీధిలోని దాదాపు 5 మంది విద్యార్థులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు వంశీ,సాయి,హరీష్, నరసింహ, శివ,చరణ్, ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ మొబైల్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే అమ్మిలినేని సురేంద్రబాబు



కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం పట్టణంలోని టీ సర్కిల్లో పట్టణానికి చెందిన షేక్ బాబా ఫక్రుద్దీన్ గ్లోబల్ మొబైల్ షోరూంను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు గురువారం లాంఛనంగా ప్రారంభించారు ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే అమిలినేనికి కళ్యాణదుర్గం ముస్లిం సోదరులు ఘనంగా స్వాగతం పలికి పూలమాలతో ఆహ్వానించారు మొబైల్ షోరూమ్ ను ప్రారంభించిన అమిలినేని అనంతరం షోరూంను పరిశీలించి వినియోగదారులకు మంచి నాణ్యమైన వస్తువులను వినియోగదారులకు అందుబాటులో ఉన్న ధరలకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా అమ్మిలినేని సురేంద్రబాబు షోరూం యజమాని బాబాకు సూచించారు ఈ కార్యక్రమానికి స్థానిక టిడిపి నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## సీపీఐ పార్టీని బలోపేతము చేద్దాము




శింగనమల, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
శింగనమల మండలము నాగులగుడ్డము సీపీఐ శాఖా జనరల్ బాడీ సమావేశము సీపీఐ మండలకార్యవర్గసభ్యులు మునిస్వామి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశములో సీపీఐ జిల్లావర్గసభ్యులు డీ. చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ, పేదబడుగు బలహీన వర్గాలకోసము పేదల సంక్షేమము కోసము నిత్యము పోరుబాటు కొనసాగించడమే సీపీఐ లక్ష్యము పేదలకు అండగా భూమికోసము,భుక్తి కోసము పోరాటాలు చేసిన ఘన చరిత్ర కల్గిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ నిత్యము రేషన్ కార్డులసమస్యలపై ఉపాధిహామి కార్మికుల సమస్యలపై గిట్టుబాటు కూలి కోసము,పనిదినాలు పెంపుకోసము, కార్మిక,కర్షకులకోసము, కార్మికహక్కుల కోసము పోరాటములో ముందు ఉండి పోరుసల్పి హక్కులు సాదించడముజరిగింది. పేదలకోసము పోరాటము భారతకమ్యూనిస్టు పార్టీ సీపీఐ అద్వర్యంలో ఉద్యమాలు కోనసాగిస్తామని సీపీఐ జనరల్ బాడి సమావేశములో తెలియచేయడముజరిగింది. సీపీఐ గ్రామకమిటీ, శాఖాకార్యదర్శిబీరామలక్ష్మి, శాఖాసహాయకార్యదర్శి బీమల్లక్క తోపాటు11మందితో కమిటీ వేయడముజరిగింది. ఈ కార్యక్రమములో రామలక్ష్మి,శీనా, పెద్దన్న,సరోజమ్మ, నాగమణెమ్మ,మల్లక్క,మంజుల నారాయణమ్మ చౌడశ్వరమ్మ,ఎర్రమ్మ,ప్రమీలమ్మ,రాంమోహన్ తదితరులుపాల్గోనడమైనది

## ధర్మవరం కాలేజ్ సర్కిల్లో “మన ధర్మవరం - మన స్వచ్ఛ సంకల్పం” కార్య క్రమం



ధర్మవరం, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
ధర్మవరం కాలేజ్ సర్కిల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ‘మన ధర్మవరం – మన స్వచ్ఛ సంకల్పం’ కార్య క్రమం నిర్వహించిన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ, “నిన్న చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఇక్కడ అన్నదానం కార్యక్రమం నిర్వహించాం. ఇవాళ్టి ఈ శుభ్రత కార్యక్రమంలో చట్టపరమైన రీతిలో మేము చెత్తను తరలించి, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నాం” అని వివరించారు. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అయి పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడానికి తమ వంతు సహాయాన్ని అందించాలని హరీశ్ బాబు విజ్ఞప్తి చేశారు. తద్వారా, మన సమాజం సుసంపన్నంగా మారుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్వచ్ఛభారత అభియానాన్ని ప్రోత్సహించేందుకు, ప్రతి వ్యక్తి కూడా స్వచ్ఛత ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని పిలుపు ఇవ్వడమైంది. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, సాకే ఓబ్లేస్, జూటూరు వెంకటేష్, నబి రసూల్, సుద్దాల అంజి, తదితరులు పాల్గొన్నారు

## ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సందర్శించిన మంత్రి నియోజకవర్గ ఇన్ఛార్జ హరీష్ బాబు



బత్తలపల్లి , ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు బుధవారం సందర్శించారు. ఈ సందర్శనలో విద్యార్థులతో సమావేశమై, వారి సమస్యలు, విద్యార్థుల భోజన వసతుల గురించి అడిగి తెలుసుకుని, పాఠశాలలోని వంటశాలలను, తరగతి గదులను మరియు పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. విద్యార్థుల సౌకర్యం కోసం, మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి చొరవతో కోకోకోలా కంపెనీ ద్వారా పాఠశాలలో నిర్మించబడుతున్న టాయిలెట్లను పరిశీలించారు. ఈ సందర్భంలో విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని హరీష్ బాబు సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలకు భోజనశాల అవసరమని కోరారు. దీనికి సంబంధించి, హరీష్ బాబు వెంటనే స్పందించి సర్వశిక్షా అభియాన్ ఏపీసీ దేవరాజ్ గారితో మాట్లాడి, భోజనశాల నిర్మాణానికి అవసరమైన కొటేషన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్శనలో హరీష్ బాబు, విద్యావిధానంలో ఉన్న పరిస్థితులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ ఆకులేటి భాస్కర్, కావేటి మల్లికార్జున, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, కప్పల సుదర్శన్,పోతుకుంట రాజు, బిల్లె శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్నహౌబిలంలో పచ్చదనం పరిశుభ్రత కరువు



ఉరవకొండ, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నోబిలంలో అడుగడుగునా పచ్చదనం పరిశుభ్రత కరువైంది. దేవస్థాన సమీపంలో అనంతపురం బళ్ళారి వెళ్లే వరహాదారి మార్గంలో ఉన్న ఉద్యానవనానికి నిప్పంటించారు. ఉద్యానవనంలో పలు చెట్లు ఎండిపోయాయి. అలాగే గడ్డిఘతం పెరిగిపోయింది. దీంతో నిప్పంటించటంతో గడ్డి గాదం ఎండిన చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి.
దేవస్థానానికి 1500 ఎకరాల భూమి ఉంది. దేవస్థానం చుట్టూ వేలాది చెట్లు చేమలు గతంలో ఉండేవి. నానాటికి చెట్లు అంతరించిపోయాయి. వేలాది చెట్లనుంచి వందల సంఖ్యకు మారినట్లు ప్రకృతి ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జలపాతా హోయలు జింకలు నెమళ్లు గతంలో ఉండేవి. అవి కనుచూపుమేరలో కనిపించవు. వందలాది ఎకరాల భూములు ఉన్న దేవస్థాన అధికారులు సిబ్బంది మూగజీవాలకు ఆహారం అందించటం లేదు. ఆవరణంలో ఉన్న కోతులు మాత్రం చుట్టుప్రక్కల గ్రామాల్లో సంచరిస్తూ ఆహారం కోసం పోరాని పాటలు పడుతున్నాయి. దేవస్థానం పరిధిలో నాలుగు కోనేరులు ఉన్నాయి. ఆ కోనేరుల నిండా చెత్తాచెదారంతో దర్శనమిస్తాయి. ఎంతో ప్రసిద్ధి పొందిన పుణ్యక్షేత్రంలో చెట్లు లేక కళా విహీనంగా కనిపిస్తాయి. పెన్నోబిలంలో జింకల పార్కును ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రంగా గుర్తించాలని ఎన్నోసార్లు పంపిన ప్రతిపాదనలు బుట్ట దాఖలే అయ్యాయి.
పెన్నహౌబిలంలో పచ్చదనానికి పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని భక్తులు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు

## ప్రజాబలం చందు నాయక్ కు అనంత సర్వీస్ ఐకాన్ అవార్డు.



ఉరవకొండ, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
ప్రజాబలం వ్యవస్థాపకులు చందు నాయక్ అనంత సర్వీస్ ఐకాన్ అవార్డు లభించింది. ఆయన చేసిన నిరంత సేవకులకు ఘన సన్మానం లభించింది. ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.
ఐఎంఎం భాష ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక లలితా కళాపరిషత్ నందు నిర్వహించిన అనంత సర్వీస్ ఐకాన్ అవార్డు ప్రజా సేవకులకు సన్మాన సభ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాస్థాయిలో నిరంతరం సేవలు చేస్తున్న ప్రజా సేవకులను గుర్తించి అనంతపురం పార్లమెంట్ ఎంపి శ్రీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అనంత సర్వీస్ ఐకాన్ అవార్డును ప్రజాబలం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రజాబలం చందు నాయక్ అందుకున్నారు. అనంతపురం పార్లమెంట్ ఎంపీ శ్రీ అంబిక నారాయణ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా రాకెట్ల తాండ గ్రామానికి చెందిన ప్రజాబలం చందు నాయక్ జిల్లా వ్యాప్తంగా సేవాలాల్ సేవా సమితి సంస్థ ద్వారా కరోనా సమయంలో తమ ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా కరోనా సమయంలో సేవా కార్యక్రమాలు మరియు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసి మరియు వృద్ధులకు దుస్తులు పంపిణీ కార్యక్రమాలు చేస్తూ తను ప్రాణాలు తెగించి కరోనా సమయంలో కరోనా బారినపడి మృతి చెందిన వారి ని వారి కుల సాంప్రదాయాల ప్రకారం అనుసరిస్తూ దహన సంస్కారాలు చేసిన ప్రజాబలం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రజాబలం చందు నాయక్ కు ఈరోజు నా చేతులు మీదుగా సన్మానించడం చాలా గర్వకారణమని అనంతపురం పార్లమెంట్ ఎంపీ శ్రీ అంబికా లక్ష్మీనారాయణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సాలార్ భాష . హ్యూమన్ రైట్స్. జాకీర్ హుస్సేన్ ఎమ్మార్పీఎస్ మధు. తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి ని కలిసిన యువజన విభాగం అధ్యక్షులు కేశన్న



కూడేరు, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త వై. విశ్వేశ్వర్ రెడ్డి, మరియు యువనేత ప్రణయ్ రెడ్డి చొరవతో కూడేరు రూరల్ మండల వైసిపి యువజన విభాగం అధ్యక్షునిగా ఇప్పేరు కేశన్నను బుధవారం రోజున నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కూడేరు మండల వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు ఇప్పేరు బోయ కేశన్న గురువారం రోజున విశ్వేశ్వర్ రెడ్డి స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి ని మరియు యువనేత ప్రణయ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పూల గుచ్చాలతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పి ఎస్ అరవకూరు పెద్దన్న, వైస్ ఎంపీపీ దేవా, గోటుకూరు సురేష్, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు కమ్మూరు సంగప్ప, కూడేరు దేవరాజు, అరవకూరు లోకేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు.

## కెనరా బ్యాంకు పథకాలను సేవలను సద్వినియోగం చేసుకోవాలి



శింగనమల, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
అనంతపురం రీజనల్ ఆఫీస్ సిబ్బంది అనూష అలాగే సింగనమల బ్యాంకు సిబ్బంది మేనేజర్ ఎం రమేష్ అలాగే ఎం రాజేష్ మురళి కృష్ణ హరి గంగాధర నవ్య వరుణ్ రవి షబ్బీర్ పురుషోత్తం ముఖ్య ఉద్దేశం ప్రజలందరూ కెనరా బ్యాంకు పథకాలను సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి గడపకు తిరుగుతూ అవగాహన కల్పించడం జరిగినది పాల్గొన్నవారు

## జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ సుదర్శన్ రావు కు శుభాకాంక్షలు తెలిపిన బత్తుల కోదండరాం



ఉరవకొండ, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ అనంతపురం ఛాన్సర్గా బడుగు వర్గాలకు చెందిన సుదర్శన్ రావును రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు మరియు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు ఇటీవల నియామకం జరిపిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం జేఎన్టీయూ కార్యాలయానికి వెళ్లి ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల కోదండరాంరెడ్డి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి అనంతపురం జిల్లా వాసైనా తమరు ఎస్సీలు ఎస్టీలు బడుగు బలహీన వర్గాలకు విద్యార్థులకు తగిన సముచిత న్యాయం చేయాలని అలాగే యూనివర్సిటీ అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేస్తూ అభినందించారు

## గుత్తి కోటపైకి రహదారి నీళ్లు కరెంట్ ఏర్పాటుచేయ్యాలి



ఉరవకొండ, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
గుత్తి కోటను అభివృద్ధి పరచాలని గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు కోట విశేషాలను ప్రధాన కార్యదర్శి వై. రాజశేఖర్ రెడ్డి వివరించారు.
గుత్తి కోట పైన ఉన్న అనేక కట్టడాలను అధికారులు అభివృద్ధి పరచాలని కోరారు. కోటపైకి రహదారి ఏర్పాటు చేస్తే అదే అభివృద్ధి చెందుతుంది అన్నారు. కోటపైన ఉన్న కట్టడాలు శిథిలమై పోతున్నాయి వాటిని పునర్నిర్మాణం చేసి అభివృద్ధి పరచాలన్నారు. ఇక్కడి పురాతన శిలా శాసనాల ప్రకారం రెండువేల సంవత్సరాల చరిత్ర కోటపైన అనేక కట్టడాలు సూచిస్తున్నాయి అన్నారు. అలాగే కోటవద్ద హరితహోటల్ పార్కులు ఏర్పాటుచేయాలన్నారు. కోటపైన కట్టడాల పేర్లతో బోర్డులు ఏర్పాటుచేస్తే పర్యాటకులు చరిత్ర తెలుసుకుంటారు అన్నారు. ఇప్పటికే కోటపైన ముళ్లపొదలు పెరిగి కట్టడాలు కనిపించడం లేదు రహదారి కూడా ఇప్పటికే వర్షాల వల్ల కూలిపోయే పరిస్థితి ఉంది అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలి అన్నారు. మ్యూజియం కూడా ఏర్పాటుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి నాయకులు జాఫర్ జ్ఞానేశ్వర్ రెడ్డి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్కా బీటరు ఇమ్రాన్ అరెస్ట్ భారీ గా నగదు రూ 50,500 లు స్వాధీనం

బొమ్మనహల్, ఫిబ్రవరి 20 (అనంత ప్రభ)
రాయదుర్గం రూరల్ సర్కిల్ పరిధిలో బొమ్మనహల్, హీరేహల్,కనేకల్,గుమ్మగట్ట, పోలీస్ స్టేషన్ పరిధిలోని మట్కా నిర్వహిస్తున్న,వారిపై స్పెషల్ డ్రైవ్ లో భాగంగ,గురువారం రోజున స్థానిక పోలీస్ సిబ్బంది తో కలిసి దాడులు నిర్వహించారు,ఇందులో బొమ్మనహల్ గ్రామ సమీప సరిహద్దులో,వ్యవసాయ మార్కెట్, చెక్ పోస్ట్ వద్ద,మట్కా నిర్వహిస్తున్న ఇమ్రాన్ ను అరెస్టు చేసి అతని వద్ద నుండి 50,500 రూపాయలు నగదు కొన్ని మట్కా స్లిప్పులు,ఒక బాల్ పెన్ ను,సీజ్ చేసి అతనిపై స్థానిక పోలీస్ స్టేషన్ నందు,సి. ఆర్,నెంబర్:26/2025 యు/ఎస్ 9(1) ఏపీ గేమింగ్ ఆక్ట్ మట్కా కేసు నమోదు చేయడమైనది, ఇంతకు మునుపు బొమ్మనహళ్, పోలీస్ స్టేషన్ పరిధిలో పరారీలో ఉండగా సదురు కేసులో కూడా అతనిని అరెస్టు చేయడమైదని రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ,బొమ్మనహల్ మండల సబ్ ఇన్స్పెక్టర్, నబి రసూల్,తెలియజేశారు,.
రాయదుర్గం రూరల్ సర్కిల్ పరిధిలో ఎవరైనా మట్కా నిర్వహించిన ఎడల సదరు సమాచారం రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ వారి, సెల్ నెంబర్ 944 0796825, లేదా 17 నెంబర్ కు గాని సమాచారం ఇవ్వవలెనని, అదేవిధంగా సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని,తెలియజేశారు.,